సాగుపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా సలహాలు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 18: మండలంలోని చాగల్లు గ్రామ రైతు వేదికలో మంగళవారం పంటల సాగులో ప్రత్యక్ష ప్రసారాల ద్వారా శాస్త్రవేత్తలు సలహాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగులో సమస్యల పరిష్కారంతోపాటు అధిక దిగుబడి సాధించేందుకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతువేదికలో ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని, అందులో భాగంగా ఈ మంగళవారం ఉదయం 10గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. డాక్టర్ బీ శ్రీనివాస్ వరిలో పాటించాల్సిన మెళకువలు, డాక్టర్ రాజశేఖర్ ఆయిల్ పామ్ సాగులో మెళకువలతోపాటు వేసవిలో సాగుచేసే కూరగాయలు, వాటిపై వాడే పురుగుమందుల అవశేషాలను గురించి రైతులకు వివరిస్తారని తెలిపారు. రైతుల సందేహాలకు డాక్టర్ కవిత సమాధానం ఇస్తారని, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొంటారని వ్యవసాయాధికారి తెలిపారు.

దేవరుప్పుల: పోషణ పక్షోత్సవాల్లో పాల్గొన్న మహిళలు

పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టాలి

రఘునాథపల్లి/దేవరుప్పుల, మార్చి 18: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు పట్టించాలని సెక్టార్ సూపర్‌వైజర్ లావణ్య అన్నారు. మండలంలోని ఖిలాషాపురం-3 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలను బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అం గన్‌వాడీ టీచర్ రేణుక, హెల్పర్ శాంత, తల్లులు పాల్గొన్నారు. దేవరుప్పుల మండ లం సీతారాంపురం, నీర్మాల అంగన్‌వాడీ సెంటర్లలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహించారు. ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనానికి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సువర్ణ, యాకమ్మ ఉన్నారు.

భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 18: స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, హద్దులు ఏర్పాటు చేయాలని రెండు రోజుల క్రితం సీపీఐ మండల కార్యదర్శి తోట రమేశ్ సీఎం కార్యాలయంలో వినతిపత్రం అందించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివునిపల్లిలో 34, 13బీ, 46, 260 స్టేషన్ ఘన్‌పూర్‌లో 175, 627 సర్వేనంబర్‌లో సుమారు 20ఎకరాల వరకు కబ్జాకు గురయ్యాయని, వాటి విలువ సుమారు రూ.20కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే స్పందించి హద్దులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సముద్రాల రాజు, రైతు సంఘం మండల కార్యదర్శి పొన్న సాయిలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి యాదగిరి, వేణు, నాగరాజు, మహేందర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S.No. 675 of 2023

Between :
Smt. Avadutha @ Sheelampelli Anusha & Another ...Plaintiffs
And
The Tahsildar, Bachannapet Mandal & Another ...Defendants

PUBLIC NOTICE

To,
D2) To whom so it may be concern.

All the public in general are hereby inform that, the above Plaintiffs filed O.S.No. 675 of 2023, against General Public/To whom so it may be concern. The plaintiffs approached the Competent Civil Court for declaration of absolute Legal Heirs of the deceased Late Sri Avadutha Umesh, Under the above circumstances the plaintiffs filed the same for seeking the relief to declare the plaintiff as legal heirs to the deceased Late Sri Avadhutha Umesh.

For objections or claims if any please take notice that, if anyone has any objections with regard to the relief sought by said plaintiffs in the above O.S.No. 675 of 2023. They are hereby appear before the above said Hon'ble Court on 01-04-2024 at 10.30 am., either in person or through their counsel duly instructed. Else, the same will be decided by the orders of the Hon'ble Court.

//ORDERs OF THE HON'BLE COURT//
Sd/- **CH. NARSINGA RAO** B.A., LL.B.,
ADVOCATE - JANGAON DISTRICT
Cell: 9989725834

దేవరుప్పుల : విద్యార్థులను పరిశీలించి పరీక్ష కేంద్రానికి పంపిస్తున్న సిబ్బంది

జనగామలో విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపుతున్న సిబ్బంది

జనగామ చౌరస్తా : స్టేషన్ ఘన్‌పూర్‌లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీఈవో రాము

పదో తరగతి పరీక్షలు షురూ..

- తొలిరోజు హాజరైన 6,687 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 11 మంది గైర్హాజరు
- 99.84 హాజరు శాతం నమోదు
- పలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, మార్చి 18: జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు షురువయ్యాయి. జిల్లా వ్యాప్తంగా సోమవారం తెలుగు పరీక్షకు 6,698 మంది రెగ్యులర్ విద్యార్థులకు 6,687 మంది పరీక్ష రాశారు. 11 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే రాము తెలిపారు. తొలి రోజు 99.84 హాజరు శాతం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ నిడిగొండ, రఘునాథపల్లి, స్టేషన్ ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, హోలీ క్రాస్ హైస్కూల్, మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ శివునిపల్లి, జఫర్‌గఢ్‌ను డీఈవో పరిశీలించారు. మరో 11 పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి.

జనగామ రూరల్ : పెంబర్తిలో పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

జనగామ మండలంలో..

జనగామ రూరల్: పదోతరగతి పరీక్షలు మండలంలోని తొమ్మిది కేంద్రాల్లో 1,723 మంది విద్యార్థులకు 1722 మంది హాజరు కాగా, ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు మండల నోడల్ అధికారి వీ రాజేందర్ తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పేర్కొన్నారు.

రఘునాథపల్లిలో 475 మంది హాజరు

రఘునాథపల్లి: మండలంలో మొదటి రోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 149, వెల్ది మోడల్ స్కూల్‌లో 180, నిడిగొండలోని ప్రభుత్వ పాఠశాలలో 146 మంది మొత్తం 475 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్సై నరేశ్‌యాదవ్ పోలీస్ సిబ్బందితో పహరా నిర్వహించారు.

దేవరుప్పులలో 390 మంది..

దేవరుప్పుల: పదో తరగతి వార్షిక పరీక్షలకు తొలిరోజు మండలంలో 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మూడు ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో 390 మంది పదో విద్యార్థులు హాజరయ్యారు. చిన్నమడూరులో 145, దేవరుప్పులలో 130, కామారెడ్డిగూడెం పరీక్ష సెంటర్‌లో 115 మంది పరీక్షలు రాస్తున్నట్లు విద్యాశాఖ మండల నోడల్ అధికారి ఉపేందర్ తెలిపారు. కామారెడ్డిగూడెం పరీక్షా కేంద్రంలో ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మూడు పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ చేసినట్లు చెప్పారు.

నర్మెటలో 345 మంది..

నర్మెట: మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో 145 మంది, మోడల్ స్కూల్‌లో 200 మంది విద్యార్థులు తొలిరోజు పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థులు వందశాతం హాజరైనట్లు నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎస్సై శ్రీకాంత్ యాదవ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

తొలిరోజు ఒక్కరే గైర్హాజరు

బచ్చన్నపేట: మండలంలోని మూడు కేంద్రాల్లో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. బచ్చన్నపేట ఆదర్శ పాఠశాలలో 180 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ కృష్ణ వేణి తెలిపారు. కొన్నె ఉన్నత పాఠశాలలో 98 మందికి 97 హాజరు కాగా ఒక్కరు గైర్హాజరు, బచ్చన్నపేట ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం మూడు కేంద్రాల్లో కలిపి 418 మంది పరీక్షలు రాస్తున్నారు.

లింగాలఘన్‌పూర్‌లో నలుగురు..

లింగాలఘన్‌పూర్: మండలంలోని రెండు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో మొదటిరోజు నలుగురు విద్యార్థులు గైర్హాజయ్యారు. మండల వ్యాప్తంగా 383 మంది విద్యార్థులకు గాను 379 మంది హాజరయ్యారు. లింగాలఘన్‌పూర్ ఆదర్శ పాఠశాల, నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. తొలిరోజు నలుగురిలో ఒకరు మృతి చెందగా, మిగతా ముగ్గురు గైర్హాజరయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్: మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు పదోతరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 347మంది విద్యార్థులకు 346 మంది హాజరు కాగా, ఒక్కరు మాత్రమే గైర్హాజరయ్యారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 290 మంది విద్యార్థులకు 290మంది విద్యార్థులు హాజరైనట్లు మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై మోడెం సాయి ప్రసన్నకుమార్ గౌడ్ తనిఖీ చేశారు.

రఘునాథపల్లి: మండల కేంద్రంలో బందోబస్తులో పోలీసులు

చిల్పూరులో..

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ జడ్పీ స్కూల్‌లో పదో తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్, చిల్పూరు ఎస్సై ము త్యం రాజేందర్, సిబ్బంది తనిఖీ చేశారు. హెడ్ కానిస్టేబుల్స్ యాదగిరి, కుమారస్వామి పాల్గొన్నారు.

బీసీలను విస్మరిస్తే ఉద్యమిస్తాం

మాట్లాడుతున్న ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్

పాలకుర్తి, మార్చి 18: చట్ట సభల్లో బీసీలకు వాటా కోసం తెలంగాణలోని అన్ని బీసీ కుల సంఘాలతో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో ఉద్యమిస్తామని ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చేరుకున్న పాదయాత్రకు మండలంలోని బహుజన బీసీ సంఘాల నేతలు స్వాగతం పలికారు. తొలుత చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభకు కమ్మగాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సగానికి ఎక్కువగా ఉన్న బీసీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం అందిస్తున్నా పరిపాలనలో చట్ట సభల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించడం లేదన్నారు. హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపకుడు బత్తుల సిద్దేశ్వర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క, వనితక్క, కుమార్, అరుణ, గుమ్మడి రాజుల సాంబయ్య, రంగయ్య, పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

బీసీయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి..

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపురంలో ఈ నెల 20న బుధవారం నిర్వహించే బీసీ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని బీసీ సంఘం జాతీయ జేఏసీ నాయకుడు పండుగ సాయన్న పిలుపునిచ్చారు. ఈ సభకు అన్ని జిల్లాల నుంచి బీసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంపీటీసీ రవాణా సౌకర్యం

చిల్పూరు, మార్చి 18: వార్షిక పరీక్ష రాసేందుకు వెళ్తున్న మండలంలోని నష్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎంపీటీసీ పాశం శిరీషా సురేశ్ కుమార్ సోమవారం ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. నష్కల్ నుంచి మ ల్కాపూర్‌లోని పరీక్ష కేంద్రానికి విద్యార్థులను తరలించి, మళ్లీ తీసుకువచ్చేందుకు రవాణా సౌకర్యం కల్పించారు. హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాస్, జ్యోతిలక్ష్మి, సమత, అరుణదేవి, అరుణ, రామ్మోహన్, సాంబయ్య పాల్గొన్నారు.

పత్తి లోడ్‌లపై విచారణ

లింగాలఘన్‌పూర్, మార్చి 18 : మండలంలోని ఓంసాయి కాటన్ మిల్లులో సీసీఐకి అప్పగించిన పత్తి లోడ్‌లపై సోమవారం ఉన్నత అధికారులు విచారణ చేపట్టారు. ఈనెల 16న మిల్లు నుంచి మూడు లోడ్‌ల లారీల పత్తిని సీసీఐకి అప్పగించామని మిల్లు యాజమాన్యం చెబుతుండగా, అసలు మూడు రోజులు మేము ఎలాంటి లోడ్‌లు తీసుకెళ్లలేదని సీసీఐ జనగామ అధికారులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో డీఎం హుటాహుటిన మిల్లు వద్దకు చేరుకుని రికార్డులను పరిశీలించి విచారణ చేపట్టారు.

ఎంహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా మహిపాల్

చిల్పూరు, మార్చి 18 : మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) జనగామ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని రాజవరం గ్రా మానికి చెందిన ఎడ్ల మహిపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ తెలిపారు. ఈమేరకు నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల అనిల్ కుమార్, ఎడ్ల రాజేశ్, బస్కుల సునీల్, స్వామి, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

బీఆర్ తండా పాఠశాలలో 'స్వయంపాలన'

దేవరుప్పుల, మార్చి 18: మండలంలోని బీఆర్ తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ఎంఈవోగా అన్మిక, ప్రధానోపాధ్యాయురాలుగా మధుప్రియ,ఉపాధ్యాయులుగా మహేశ్, జోత్స్న, ఉమేశ్, పీఈటీగా తరుణ్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ప్రధానోపాధ్యాయురాలు తాటి జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయంలో వైభవంగా ఆరుద్రోత్సవం

పాలకుర్తి, మార్చి 18: ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఆరుద్రోత్సవం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఏకదశ రుద్రాభిషేకం, ఆవు పాలు 108లీటర్లతో అభిషేకం గర్భాలయంలో దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనాలు, మంత్రపుష్పం వైభవంగా నిర్వహించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ, సునిల్‌శర్మ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కలెక్టరేట్ ఎదుట 'మధ్యాహ్న' కార్మికుల ధర్నా

జనగామ చౌరస్తా, మార్చి 18: ఐదు నెలల పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట బీఆర్టీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల వేతనం పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చి తప్పారని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగిస్తామని ప్రభుత్వం పేర్కొనడం సరికాదన్నారు. భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఖలీదా బేగం, కార్యదర్శి రంగమ్మ, కవిత, భూలక్ష్మి, ఇందిరా, జ్యోతి, రజిత, యశోద, సోమలక్ష్మి, లావణ్య, రాజమ్మ, మమత, మంజుల, నిర్మల పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

నర్మెట, మార్చి 18: రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి నేహా సూచించారు. సోమవారం మండలంలోని వెల్దండ పశువుల దవాఖాన వద్ద 30 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు. పశువులకు టీకాలు వేయించి వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఆమె జేవీవో సుభద్ర, శివ నాగరాజు, వెంకటేశ్, పవన్, కాసర్ల రాజు తదితరులు ఉన్నారు.

ఓటు.. వజ్రాయుధం

పాలకుర్తి, మార్చి 18: ఓటు ప్రాముఖ్యతపై కలెక్టర్ సారథ్యంలో జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సోమవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలంటే ప్రలోభాలు గురికాకుండా ఓటును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జనగామ శంకర్ గట్ట, గళ్ల సంజీవ, బానోత్ గణేశ్, పిన్నింటి రత్నం, కారుపోతుల సోమన్న, పన్నీరు శ్రీనివాస్, కేకే రాజు, అనపర్తి స్వప్న, బెజ్జరి చంద్రశేఖర్, రంజాన్‌బీ, మమత, చామంతి, పద్మ పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

పూజలు చేస్తున్న అర్చకులు

చిల్పూరు, మార్చి 18: మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన సోమవారం ఆలయంలోని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ద్రావిడ వేద ప్రబంధ పారాయణం, పరమపదోత్సవం తదితర పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ యాదవరెడ్డి, పాలకమండలి సభ్యులు సంగోజు మోహనచారి, పెద్ది నారాయణ, పుల్యాల నారాయణరెడ్డి, జక్కుల రాజశేఖర్, కనకమం మధు, గాజుల రజినీ, బీ బాలరాజు, పీ కిరణ్‌రెడ్డి, మల్లేశం, ఎల్లయ్య, సత్యనారాయణ, బీ వికాస్‌రెడ్డి, ఉపరి గణేశ్, ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, సముద్రాల కృష్ణమాచార్యులు, సిబ్బంది ఆడెపు రమేశ్, వీరన్న, లత, మల్లికార్జున్, మహేశ్, శేఖర్, విశాల్, లక్ష్మి పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

లింగాలఘన్‌పూర్, మార్చి 18 : మండలంలోని వడ్డిచెర్లలో చెరువు నుంచి మట్టి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుండగా ఐదు ట్రాక్టర్లు, ఒక జేసీబీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్లు, జేసీబీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి, మార్చి 18: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి ఒకరిపై పోసులు కేసు నమోదు చేశారు. ఎస్సై దూది మెట్ల నరేశ్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఖిలాషాపురంలోని పటేల్‌చెరువు వాగు నుంచి ట్రాక్టర్‌లో రంగు సంతోష్ గౌడ్ ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు సీజ్ చేశారు.

బాలికపై ముగ్గురు బాలుర లైంగిక దాడి

నర్మెట, మార్చి 18 : మండలంలోని అమ్మాపురానికి చెందిన ఓ బాలికపై ముగ్గురు బాలురు వేర్వేరుగా లైంగికదాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై శ్రీకాంత్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ బాలికపై అదే గ్రామానికి చెందిన వరుసకు బావవలైన ముగ్గురు వేర్వేరు సందర్భాల్లో అఘాయిత్యానికి పాల్పడ్డారు. జనవరిలో బాలిక పాఠశాలకు వెళ్లి వస్తుండగా ఒకరు మామిడి తోటలో, వారం రోజుల తర్వాత మరొకరు బాలికకు మాయమాటలు చెప్పి అదే మామిడి తోటలో అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మరొకరు ఇంటి వద్ద ఎవరూ లేనిసమయంలో లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో బాలిక ఆరోగ్యం సరిగా లేకపోవడంతో తల్లి బాలికను సిద్దిపేటలో ఓ దవాఖానలో వైద్యం కోసం పరీక్షలు చేయించగా జరిగిన విషయాన్ని తల్లికి బాలిక తెలిపింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

దేవరుప్పుల, మార్చి 18: మండలంలోని గొల్లపల్లి వద్ద జాతీయరహదారిపై సోమవారం రాత్రి రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బండరామారం శివారు లక్పతి తండాకు చెందిన లకావత్ బుజ్జీ, నవీన్ తన బైక్‌పై ధర్మాపురంలో ఓ వివాహానికి హాజరై తిరిగి బయల్దేరారు. గొల్లపల్లికి చెందిన ఆకవరం మోహన్‌రెడ్డి తన బైక్‌పై పోతుండగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. లకావత్ బుజ్జికి తలకు తీవ్ర గాయాలు కాగా, లకావత్ నవీన్, ఆకవరం మోహన్‌రెడ్డికి గాయాలయ్యాయి. కా గా లకావత్ బుజ్జి జనగామ ఏరియా దవాఖానలో చికిత్సపొందుతూ మృతిచెందగా, మోహన్‌రెడ్డిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. నవీన్ గాయాలతో జనగామలోనే చికిత్స పొందుతున్నాడు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి ..

కొడకండ్ల, మార్చి 18: చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని లక్ష్మక్కపల్లిలో సోమవారం జరిగింది. ఎస్సై శ్రావణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వరికుప్పల ప్రవీణ్(25) సోమవారం ఉదయం నల్లకుంట చెరువులో చేపలు పట్టేందుకు కుటుంబ సభ్యులైన వరికుప్పల సమ్మయ్య, వరికుప్పల చిరంజీవితో కలిసి వల వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయాడు. తల్లి వరికుప్పల సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పంచనామా కోసం జనగామ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్సై తెలిపారు.

హాస్టల్ వద్ద హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

బచ్చన్నపేట, మార్చి 18 : మండల కేంద్రంలోని బచ్చన్నపేట ఆదర్శ కళాశాల హాస్టల్ ఎదుట సోమవారం హైమాస్ట్ లైట్లను పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ ఏర్పాటు చేయించారు. కొంతకాలంగా లైట్లు పాడైపోవడంతో రాత్రి వేళల్లో విద్యార్థులు బయటకు రావాలంటే చీకటితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని కేర్‌టేకర్ అన్నపూర్ణ, సిబ్బంది పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి మూడు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయించారు.దీంతో ఆయనకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

చిల్పూరు పోలీస్‌స్టేషన్ తనిఖీ

చిల్పూరు, మార్చి 18 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు రూ.50వేల కంటే ఎక్కువ డబ్బుతో ప్రయాణిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. చిల్పూరు ఎస్సై ముత్యం రాజేందర్, హెడ్ కానిస్టేబుల్స్ మహేందర్,శ్రీనివాస్, రైటర్ సునీల్ పాల్గొన్నారు.

పెయింటర్స్ అధ్యక్షుడిగా భాస్కర్

పాలకుర్తి, మార్చి 18: పెయింటర్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా పాలకుర్తికి చెందిన గాదెపాక భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శి గాదెపాక సోమన్న, మండల ఉపాధ్యక్షుడు బండిపల్లి, గౌరవ అధ్యక్షుడిగా రవి, మహేందర్, ప్రచార కార్యదర్శిగా పాలడుగు ప్రశాంత్, కోశాధికారి గ్యార సురేశ్, అజయ్, పర్శరాములు, ఎడవెల్లి కుమార్‌ను ఎన్నుకున్నారు.

రాజకీయ పార్టీల గద్దెలకు సున్నం

బచ్చన్నపేట, మార్చి 18 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది రాజకీయపార్టీల గద్దెలకు సున్నం వేస్తున్నారు. ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశా మేరకు రాజకీయ పార్టీల జెండా గద్దెలు కనిపించకుండా సున్నం వేస్తున్నారు. గోడలకు వేసిన పార్టీల పోస్టర్లను తొలగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి ఈ పనులు చేయిస్తున్నారు. పార్టీలు ప్రచారం కోసం రాసిన వాల్ రైటింగ్‌ను తుడిచేస్తున్నారు.

మల్కాపూర్‌లో ముగిసిన క్రికెట్